DO NOT OPEN THE SEAL UNTIL INSTRUCTED TO DO SO.

**Q. Booklet Code** **C**

**NT (T)**

# NT - FEBRUARY 2021
# SCHOLASTIC APTITUDE TEST

**Medium : Telugu**

## Paper-II

**Candidate's Roll Number**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

**Sl. No.:** **0051**

**Time allowed : 120 Minutes** **Total Questions : 100** **Maximum Marks : 100**

## Instructions to Candidates

Read the following instructions carefully before you answer the questions. Answers are to be SHADED on a SEPARATE OMR Answer Sheet given, with a **Blue or Black Ballpoint Pen only**. Read the **Instructions printed on the OMR Sheet carefully before answering the questions.**

1. **Paper-II** (Scholastic Aptitude Test) consists of **100** Questions (Q. Nos. 1 to 100).
2. All questions carry **one** mark each.
3. Since **all** questions are **compulsory**, do not try to read through the whole question paper before beginning to answer it.
4. Begin with the first question and keep trying one question after another till you finish all the questions.
5. If you do not know the answer to any question, do not spend much time on it and pass on to the next one. If time permits, you can come back to the questions which you have left in the first instance and try them again.
6. Since the time allotted to the question paper is very limited, you should make the best use of it by not spending too much time on any question.
7. A blank page is provided for rough work at the end of question paper.
8. REMEMBER, YOU HAVE TO SHADE ANSWERS ON A SEPARATE OMR ANSWER SHEET PROVIDED.
9. Answer to each question is to be indicated by SHADING the circle having the number of the correct alternative in the OMR Answer Sheet from among the ones given for the corresponding question in the booklet.
10. Now turn to the next page and start answering the questions.
11. The candidate **need not return** this Question Paper booklet and can take it after the completion of the examination. No candidate should leave the examination hall before the end of the examination.

# PAPER - II

# SCHOLASTIC APTITUDE TEST

## (Q. Nos. 1 to 100)

### Max. Marks : 100

**Notes :-**

i) Subjects, Total Question of each Subject and Marks allotted :

| | | | |
|---|---|---|---|
| (1) | Physics | 13 questions | 13 Marks |
| (2) | Chemistry | 13 questions | 13 Marks |
| (3) | Biology | 14 questions | 14 Marks |
| (4) | Mathematics | 20 questions | 20 Marks |
| (5) | History | 12 questions | 12 Marks |
| (6) | Geography | 12 questions | 12 Marks |
| (7) | Political Science | 08 questions | 08 Marks |
| (8) | Economics | 08 questions | 08 Marks |

ii) **SHADE** the correct alternatives in the OMR Answer Sheet provided, from amongst the ones given against the corresponding questions in the Question Booklet.
For shading the circles, use a **Blue or Black Ballpoint Pen only**.

## PHYSICS

1. భావన (A) : పర్వత ప్రాంతాలపై ఆహారం వండటం కష్టం.

కారణము (R) : పీడనం పెరిగే కొలదీ నీటి మరుగు స్థానం తగ్గుతుంది.

(1) 'A' మరియు 'R' లు రెండూ సత్యములు మరియు 'R' అనేది 'A' యొక్క సరైన వివరణ కాదు.

(2) 'A' మరియు 'R' లు రెండూ సత్యములు మరియు 'R' అనేది 'A' యొక్క సరైన వివరణ కాదు.

(3) 'A' సత్యము మరియు 'R' అసత్యము.

(4) 'A' మరియు 'R' లు రెండూ అసత్యములు.

2. 5 సెంమీ./సె. వడితో ఒక సమతల దర్పణం నిన్ను సమీపిస్తున్నది. అయితే దానిలోని నీ ప్రతిబింబం నిన్ను సమీపిస్తున్న వడి ఎంత?

(1) 0 సెంమీ./సె. (2) 5 సెంమీ./సె.

(3) 10 సెంమీ./సె. (4) 20 సెంమీ./సె.

3. ఒక ఖాళీ సీసా ద్రవ్యరాశి 20 గ్రా. దానిని నీటితో నింపగా 22 గ్రా., నూనెతో నింపగా 21.76 గ్రా. ద్రవ్యరాశులు కలిగి ఉంది అయిన ఆ నూనె సాంద్రత

(1) 0.88 గ్రా./సెం.మీ.$^3$

(2) 8.8 గ్రా./సెం.మీ.$^3$

(3) 6.8 గ్రా./సెం.మీ.$^3$

(4) 88.8 గ్రా./సెం.మీ.$^3$

4. 50 కి.గ్రా. ద్రవ్యరాశి గల ఒక వస్తువు ద్రవ్యవేగం 3000 కి.గ్రా. మీ./సె. దాని గతిశక్తి

(1) 900 J

(2) 90,000 J

(3) 90 J

(4) 9,00,000 J

5. దీర్ఘ దృష్టి దోషం గల ఒక వ్యక్తి కంటికి, కనిష్ఠ దూర బిందువుకు గల దూరం 50 సెం.మీ. అయిన ఆ వ్యక్తి ఉపయోగించాల్సిన కంటికటక సామర్థ్యం

(1) + 1D

(2) + 2D

(3) + 3D

(4) + 4D

6. $0^0$C వద్ద గల 10 గ్రా. మంచును $10^0$C వద్ద గల 10 గ్రా. నీటికి కలిపితే దాని ఫలిత ఉష్ణోగ్రత ..........

(1) $0^0$C

(2) $2.5^0$C

(3) $5^0$C

(4) $7.5^0$C

7. భావన (A) : నీటితో పోల్చినపుడు కిరోసిన్ వక్రీభవన గుణకం ఎక్కువ.

కారణం (R) : నీటి సాంద్రత కిరోసిన్ సాంద్రత కంటే ఎక్కువ


(1) 'A', 'R' లు రెండూ సత్యాలే, 'A' కు 'R' సరైన వివరణ.


(2) 'A', 'R' లు రెండూ సత్యములే కానీ 'A' కు 'R' సరైన వివరణ కాదు.


(3) 'A' సత్యము, 'R' అసత్యము


(4) 'A' మరియు 'R' లు రెండూ అసత్యములే.

8.

(i) 


(ii) 


(iii) 


(iv) 


పై కిరణ చిత్రాలలో సరైనవి.

(1) (i), (iii), (iv)

(2) (i), (iii), (ii)

(3) (i), (ii), (iii)

(4) (i), (iv), (ii)

9. ఒక వ్యక్తి ఉపయోగించే కంటి కటక సామర్థ్యం –2D ఆ వ్యక్తికి గల దృష్టిదోషము

(1) దీర్ఘదృష్టి

(2) హ్రస్వ దృష్టి

(3) వర్ణాంధత

(4) చత్వారం

10. తేలికైన తన్యత లేని ఒక తీగకు రెండు చివరల 8 కి.గ్రా., 12 కి.గ్రా. ద్రవ్యరాశి గల రెండు దిమ్మలు కట్ట బడినవి. ఘర్షణ లేని కప్పీద్వారా తీగను వ్రేలాడ దీసినపుడు వ్యవస్థ యొక్క త్వరణము

(1) $\frac{g}{4}$ (2) $\frac{g}{5}$

(3) $\frac{g}{8}$ (4) $\frac{g}{6}$

11. నిశ్చల స్థితినుండి బయలు దేరిన ఒకవాహనము 100 మీ. దాటిన తర్వాత దాని వడి 72 కి.మీ./గం. వాహనం ద్రవ్యరాశి 500 కి.గ్రా. అయిన ఆవాహనం పై ప్రయోగించబడిన బలం

(1) 100 N

(2) 500 N

(3) 2000 N

(4) 1000 N

12. వస్తువు వేగం రెట్టింపు చేసిన

(1) దాని గతిశక్తి రెట్టింపు అవుతుంది

(2) దాని స్థితిశక్తి రెట్టింపు అవుతుంది

(3) దాని ద్రవ్యవేగం రెట్టింపు అవుతుంది

(4) దాని గతిశక్తి మరియు స్థితిశక్తి రెండూ రెట్టింపు అవుతుంది

13. 75 కి.గ్రా. ద్రవ్యరాశి గల ఒక మనిషి లిఫ్ట్ నందు నిలుచుని ఉన్నాడు. లిఫ్ట్ 2 మీ/సెకన్$^2$ త్వరణంతో పైకి కదలడం ప్రారంభిస్తే అతని పై నేల కలుగ జేసే బలం ...........

(1) 450 N

(2) 1000 N

(3) 900 N

(4) 600 N

## CHEMISTRY

14. భావన (A) : మూలకాలు, సమ్మేళనాలు శుద్ధ పదార్థానికి ఉదాహరణలు

కారణం (R) : సమ్మేళనాల ధర్మాలు గాని ఘటక మూలకాల ధర్మాల కంటే భిన్నంగా ఉంటాయి.

(1) 'A', 'R' లు రెండూ సత్యములు మరియు 'A' కు 'R' సరైన వివరణ.

(2) 'A', 'R' లు రెండూ సత్యములు మరియు 'A' కు 'R' సరైన వివరణ కాదు.

(3) 'A' సత్యము మరియు 'R' అసత్యము.

(4) 'A' మరియు 'R' లు రెండూ అసత్యములు.

15. ఈ క్రింది మూలకాల సంకేతాలు గుర్తించండి.

(i) క్యూరియం

(ii) ఫెర్మియం

(iii) నొబీలియం

(iv) మెండలీవియం

(1) i–Cm, ii–Fm, iii–No, iv–Me

(2) i–Cm, ii–Fm, iii–No, iv–Md

(3) i–Ci, ii–Fu, iii–Nb, iv–Me

(4) i–Ci, ii–Fu, iii–Nm, iv–Mv

16. భావన (A) : $\alpha$-కణ పరిక్షేపణ ప్రయోగములో అతి పలుచని బంగారు రేకుని ఇష్టపడుతారు.

కారణం (R) : బంగారము తాంతవ ధర్మం కలిగిన పదార్థం

(1) 'A', 'R' లు రెండూ సత్యములు మరియు 'A' కు 'R' సరైన వివరణ.

(2) 'A', 'R' లు రెండూ సత్యములు మరియు 'A' కు 'R' సరైన వివరణ కాదు.

(3) 'A' సత్యము మరియు 'R' అసత్యము.

(4) 'A', 'R' లు రెండూ అసత్యములు.

17. X అనే వాయువు, Y అనే వాయువుల వ్యాపన వేగాల నిష్పత్తులు 16 : 1. ఈ రెండు వాయువులు సంయోగం చెందినపుడు భూమిమీద జీవులకు అత్యంత ఆవశ్యకమైన ద్రవ పదార్థాన్ని ఇస్తాయి. ఆ రెండు వాయువులు వరుసగా

(1) $H_2, Cl_2$

(2) $H_2, O_2$

(3) $He, O_2$

(4) $N_2, Cl_2$

18. 4 గ్రాముల కార్బన్‌ను గాలిలో పూర్తిగా మండించినపుడు వెలువడే వాయువు S.T.P. వద్ద ఆక్రమించే ఘనపరిమాణము

(1) 11.2 లీటర్లు

(2) 6.46 లీటర్లు

(3) 7.46 లీటర్లు

(4) 22.4 లీటర్లు

19. సోడియం, కాపర్ మరియు జెర్మేనియం మూలక పరమాణువుల బాహ్యకక్ష్యలలో ఉండే ఎలక్ట్రాన్లు వరుసగా

(1) 1, 9, 4

(2) 1, 2, 6

(3) 1, 2, 4

(4) 1, 4, 9

**20.** సూచికలు

(i) బలహీన ఆమ్ల లేక బలహీన క్షారాలు

(ii) బలమైన ఆమ్ల లేక బలమైన క్షారాలు

(iii) ద్రవాల ఆమ్ల మరియు క్షార స్వభావంను తెలుసుకొనుటకు ఉపయోగపడుతాయి.

(iv) వాటిలో చాలా వరకు కర్బన సమ్మేళనాలు

(1) (i), (ii), (iv)

(2) (i), (iii), (iv)

(3) (ii), (iii), (iv)

(4) (i), (ii), (iii)

**21.** 50 గ్రా. $CuSO_4$ నందు ఎంత కాపర్ కలదు?

(1) 19.9 గ్రా.

(2) 39.81 గ్రా.

(3) 29.5 గ్రా.

(4) 31.71 గ్రా.

**22.** క్రింది వానిలో వెండిలో హానికి సంబంధించినది సరైనది

(i) స్థరణీయత

(ii) $690^0$C వద్ద కరుగుతుంది

(iii) తాంతవత

(iv) విద్యుత్ వాహకము

(1) (i), (ii), (iii)

(2) (i), (iii), (iv)

(3) (i), (ii), (iv)

(4) (i), (ii), (iii), (iv)

**23.** క్రింది వాటిని జతపరచండి.

| కాంజెకాభ కణ ద్రావణాలు | | విక్షేపనప్రావస్థ - యానకం |
|---|---|---|
| i. రంగురాళ్ళు | ( ) | A. ద్రవ-వాయు |
| ii. గడ్డం గీసుకొనేందుకు వాడే క్రీము | ( ) | B. ద్రవ-ఘన |
| iii. జున్ను | ( ) | C. ఘన-ఘన |
| iv. మేఘం | ( ) | D. వాయు-ద్రవ |

(1) i–C, ii–D, iii–B, iv–A

(2) i–C, ii–D, iii–A, iv–B

(3) i–C, ii–B, iii–D, iv–A

(4) i–C, ii–A, iii–B, iv–D

**24.** $3.011 \times 10^{23}$ నైట్రోజన్ పరమాణువుల ద్రవ్యరాశి

(1) 14 గ్రా. (2) 3.5 గ్రా.

(3) 7 గ్రా. (4) 28 గ్రా.

**25.** పొటాషియం పరమాణువు యొక్క 19 వ ఎలక్ట్రాన్ యొక్క నాలుగు క్వాంటం సంఖ్యలు

(1) $n = 4, l = 3, m_l = 0, m_s = +½$

(2) $n = 4, l = 0, m_l = 0, m_s = +½$

(3) $n = 4, l = 0, m_l = 1, m_s = 0$

(4) $n = 4, l = 1, m_l = 0, m_s = +½$

**26.** $2PbO + C \longrightarrow 2Pb + CO_2$ అను చర్యలో

(i) కార్బన్ క్షయకరణం చెందింది

(ii) PbO క్షయకరణం చెందింది

(iii) PbO ఆక్సీకరణం చెందింది

(iv) కార్బన్ ఆక్సీకరణం చెందింది

(1) (i), (iii)

(2) (i), (ii)

(3) (ii), (iii)

(4) (ii), (iv)

## BIOLOGY

27. క్రింది వానిని జతపరచుము :

| గ్రూప్–A | గ్రూప్–B |
|---|---|
| i. స్త్రీబీజకోశము | A. పురుషలైంగిక అవయవాల అభివృద్ధి |
| ii. పీయూషగ్రంథి | B. హృదయస్పందన రేటు పెరుగుట |
| iii. ముష్కము | C. ఋతుచక్రము |
| iv. అధివృక్క/అడ్రినల్ గ్రంథి | D. ఎముకల పెరుగుదల |

(1) i–C, ii–D, iii–A, iv–B

(2) i–D, ii–C, iii–A, iv–B

(3) i–C, ii–D, iii–B, iv–A

(4) i–A, ii–D, iii–B, iv–C

28. క్రింది వానిలో అబ్‌సైసిక్ ఆమ్లము గూర్చి సరియైన ప్రవచనమును గుర్తింపుము :

(1) పండ్ల పరిపక్వతకు తోడ్పడును

(2) కణవిభజనను ప్రోత్సహించును

(3) విత్తనాల సుప్తావస్థను ప్రోత్సహించును

(4) కాండము పొడవగుటకు కారణమవుతుంది

29. ప్రోటీన్ల సంశ్లేషణతో సంబంధముగల కణాంగాలు

(1) రైబోసోమ్‌లు మరియు నునుపు అంతర్జీవ ద్రవ్యజాలము

(2) రైబోసోమ్‌లు మరియు లైసోసోమ్‌లు

(3) రైబోసోమ్‌లు మరియు హరితరేణువులు

(4) రైబోసోమ్‌లు మరియు గరుకు అంతర్జీవ ద్రవ్యజాలము

30. భావన (A) : సిరలలోని రక్తము మరియు శోషరస నాళములందలి శోషరసము వెనుకకు ప్రవహించదు.

కారణము (R) : దీనికి కారణము, సిరలలోను మరియు శోషరసనాళాలలోను గల అధిక పీడనము.

(1) 'A' సరియైనది, 'R' సరియైనది

(2) 'A' సరియైనది, 'R' తప్పు

(3) 'A' తప్పు, 'R' సరియైనది

(4) 'A' మరియు 'R' రెండూ తప్పు

31. అంతర్జాతీయ వన్యప్రాణి సంరక్షణా సంఘము (IUWC) ప్రచురించిన రెడ్ డాటాబుక్ (రెడ్ లిస్ట్ బుక్) లో లేని ఇండియాకు చెందిన మొక్కను గుర్తించండి.

(1) సైకస్

(2) సర్పగంధి

(3) నెపంథిస్

(4) మందార

32. తప్పుగా జతపరచిన దానిని గుర్తించండి :

(1) గడ్డిచామంతి – పైరిత్రాయిడ్స్

(2) ఉమ్మెత్త – కొకైన్

(3) వేప – నింబిన్

(4) నల్లమందుమొక్క – మార్ఫిన్

33. భావన (A) : కౌమరదశకు చెందిన బాలురలో కొందరిలో మెడ భాగంలో ఏడమ్స్ ఏపిల్ కనబడుతుంది.

కారణం (R) : ఏడమ్స్ ఏపిల్ కొన్ని విటమిన్ల వల్ల ఏర్పడుతుంది.

(1) 'A' సరియైనది, 'R' తప్పు

(2) 'A' తప్పు, 'R' సరియైనది

(3) 'A' మరియు 'R' రెండూ సరియైనవి

(4) 'A' మరియు 'R' రెండూ తప్పు

**34.** కణము యొక్క ప్లాస్మాత్వచము ............ తో తయారగును.

(1) మాంసకృత్తులు మరియు పిండిపదార్థములు

(2) మాంసకృత్తులు మరియు కొవ్వులు

(3) పిండిపదార్థములు మరియు కొవ్వులు

(4) కొవ్వులు మరియు కేంద్రకామ్లములు

**35.** జీర్ణాశయం → జఠర గ్రంథులు → జఠర రసము → ? → మాంసకృత్తులు → పెప్టోనులు

(1) టయలిన్ (2) ట్రిప్సిన్

(3) పెప్సిన్ (4) లైపేజ్

**36.** గాయం గుండా రక్తస్రావము జరుగుతున్నపుడు, రక్తస్రావమును ఆపుటకు రక్తఫలకికలు విడుదల చేయు హార్మోన్ ..........


(1) ప్రోథ్రాంబిన్

(2) ఫైబ్రినోజెన్

(3) థ్రాంబోకైనేజ్

(4) థ్రాంబిన్

**37.**




పై ప్రయోగములో, ద్రావణము యొక్క మట్టము

(1) పెరుగుతుంది

(2) తగ్గుతుంది

(3) మారదు

(4) మొదట పెరిగి, తర్వాత తగ్గును

**38.** భావన (A) : మృత్తికా ద్రావణము నందలి నీరు ద్రవాభిసరణము ద్వారా మూలకేశములో గల కణంలోకి ప్రవేశించును.

కారణము (R) : మృత్తికా ద్రావణము యొక్క గాఢత మూలకేశము నందలి కణరసం యొక్క గాఢత కన్నా తక్కువ వుండును

(1) 'A' సత్యము 'R' తప్పు

(2) 'A' తప్పు, 'R' సత్యము

(3) 'A' మరియు 'R' రెండూ తప్పు

(4) 'A' మరియు 'R' రెండూ సత్యము

**39.** వెన్నెముకకు యిరువైపులా వున్న నాడీ సంధులు మరియు సంబంధిత నాడులతో కలసి ......... నాడీవ్యవస్థ ఏర్పడుతుంది.

(1) కేంద్ర

(2) పరిధీయ

(3) సహానుభూత

(4) సహానుభూతపర

**40.** వాయుసహిత శ్వాసక్రియకు సమీకరణమును సూచించుటకు క్రింది ఖాళీలను పూరింపుము :

$C_6H_{12}O_6 + \overset{X}{\ldots} \longrightarrow 6CO_2 + \overset{Y}{\ldots} +$ శక్తి

(1) $X-6O_2 ; Y-2H_2O$

(2) $X-2O_2 ; Y-6H_2O$

(3) $X-6H_2O ; Y-6O_2$

(4) $X-6O_2 ; Y-6H_2O$

## MATHEMATICS

41. P, R మరియు S అనే వ్యక్తుల వయస్సులు వరుసగా 26 సం॥లు, 27 సం॥లు మరియు 28 సం॥లు. ఈ ముగ్గురూ వారి పదవీ విరమణ నాటికి సమాన మొత్తంలో సొమ్ము పొందవలెనన్నా, సంవత్సరానికి 10% చక్ర వడ్డీ పొందు విధంగా ఎంత నిష్పత్తిలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

(1) 100 : 121 : 132

(2) 100 : 110 : 121

(3) 80 : 100 : 99

(4) 89 : 95 : 100

42. క్రింది వానిలో ఏ ప్రవచనం సత్యము?

(1) ఒక త్రిభుజం $ABC$ లో $\angle A = x^0$, $\angle B = 3x^0$ మరియు $\angle C = 2x^0$ అయితే అది ఒక సమబాహు త్రిభుజం.

(2) రెండు ధనపూర్ణ సంఖ్యల లబ్ధం 21 మరియు వాటి భేదం 4 అయితే వాటి నిష్పత్తి 2 : 3.

(3) $O(0, 0)$ మరియు $A(2, 3)$ బిందువుల మధ్యదూరం 5 యూనిట్లు.

(4) $\frac{Cos^2\theta}{1 - Sin\theta} - \frac{3}{2} = 0$ అయితే $\theta = 30^0$ $(0^0 < \theta < 90^0)$

43. $Sin^2 5^0 + Sin^2 10^0 + Sin^2 15^0 + ..... + Sin^2 90^0$ యొక్క విలువ = ...........

(1) $\frac{23}{2}$

(2) $\frac{21}{2}$

(3) $\frac{19}{2}$

(4) $\frac{17}{2}$

44. ఒక క్రమ స్థూపం యొక్క వక్రతల వైశాల్యం $4\pi a^2 + 4\pi a - 3\pi$ అని ఇవ్వబడినది అయితే దాని భూ వ్యాసార్ధానికి, ఎత్తుకు సాధ్యమయ్యే సమాసాలు ..........

(1) వ్యాసార్ధము = $2a - 1$, ఎత్తు = $2a + 3$

(2) వ్యాసార్ధము = ½, ఎత్తు = $4a^2 + 4a - 3$

(3) (1) మరియు (2) రెండు

(4) (2) మాత్రమే

45. 28, 34, 41, 23, 45, 18, 21 అనే రాశుల సరాసరి '$x$' అయితే $2 - Log_x^2 - Log_x^3 - Log_x^5$ యొక్క విలువ

(1) 1

(2) –1

(3) 0

(4) ½

46. ఒక విద్యార్థి ABCDEF అనే 3 సెం.మీ. భుజంగా గల క్రమ షడ్భుజి యొక్క పరివృత్తమును నిర్మించుటలో అనుసరించిన సోపానాలను క్రింద సరియైన క్రమంలో లేకుండా ఇవ్వడమైనది. వాటిని సరియైన క్రమంలో అమర్చుము.

a) 'O' కేంద్రంగా, OA వ్యాసార్ధంగా ఒక వృత్తం గీయుము.

b) 3 సెం. మీ. భుజంగా గల క్రమ షడ్భుజిని నిర్మించుము.

c) ఒక జత ఆసన్న భుజాలకు లంబ సమద్విఖండన రేఖలు గీయుము.

d) క్రమ షడ్భుజి యొక్క అంతర్గత కోణం విలువ కనుగొనుము.

వీటిని పరిశీలించి, సరియైన క్రమాన్ని కనుగొనుము.

(1) c), b), d), a)

(2) d), b), c), a)

(3) c), a), b), d)

(4) b), d), a), c)

47. ప్రకటన (A) : $x, y, z$ అను రాశుల సగటు $y$ అయితే $x+z=2y$.

కారణం (R) : $x_1, x_2, x_3, ......, x_n$ అను '$n$' రాశుల అంక మధ్యమా $\frac{\sum_{i=1}^{n} x_i}{n}$ అగును.

ఇపుడు ఈ క్రింది వానిలో సరియైన సమాధానాన్ని ఎన్నుకొనుము.

(1) 'A' సత్యం మరియు 'R' అసత్యము.

(2) 'A' అసత్యం మరియు 'R' సత్యం.

(3) 'A' మరియు 'R' రెండూ సత్యము మరియు 'R', 'A' కు సరియైన వివరణ.


(4) 'A' మరియు 'R' రెండూ సత్యము కానీ 'R', 'A' కు సరియైన వివరణ కాదు.

48. $\left(a+\frac{1}{a}\right)^2 = 3$ అయితే $a^{39}+a^{21}-a^{27}-a^9+1= .......$ $(a>0)$

(1) 0 (2) 1

(3) −1 (4) −2

49. ఒకే విధంగా ఉండే మూడు చక్రాలను, ఒక్కొక్కటి 7 సెం.మీ. వ్యాసంగా ఉండునవి ఒక రబ్బరు బెల్ట్‌లో, పటంలో చూపిన విధంగా చొప్పించబడినవి అయితే ఆ బెల్ట్ యొక్క పొడవు (సెం.మీ.లలో)



(1) 65 (2) 57

(3) $\frac{159}{7}$ (4) 43


50. $\Delta ABC$ లో $AD \perp BC$, $\angle A = 90^0$. $\overline{BC}$ పై ఒక అంతర్గత బిందువు $D$. $AC = 15$ cm మరియు $DB = 16$ cm అయితే $\Delta ABC$ యొక్క వైశాల్యం (చ.సెం.మీ.) లలో

(1) 120 (2) 150
(3) 180 (4) 100

51. $S = \left(1\frac{2}{3}\right)^2 + \left(2\frac{1}{3}\right)^2 + \left(2\frac{2}{3}\right)^2 + \left(3\frac{1}{3}\right)^2 + \left(3\frac{2}{3}\right)^2 + \left(4\frac{1}{3}\right)^2$ అయితే $3S = ?$

(1) 178 (2) 172
(3) 176 (4) 174

52. 'O' కేంద్రంగా గలిగిన మూడు ఏక కేంద్ర వృత్తాల వ్యాసార్ధాలు $a$, $b$, $c$ ($a<b<c$). $\overline{AB}$, $\overline{CD}$, $\overline{EF}$ లు మూడు వ్యాసాలు కేంద్రం 'O' వద్ద 6 సమాన కోణాలు ఏర్పడినట్లు గీయబడినవి. అయితే పటంలో షేడ్ చేయబడిన ప్రదేశ వైశాల్యం




(1) $\left(a^2 + b^2 + c^2\right) \cdot \frac{\pi}{2}$

(2) $\frac{\pi \cdot c^2}{2}$

(3) $\frac{\pi}{2}\left(c^2 - a^2\right)$

(4) $\pi c^2$

53. ఒక తలంలో మూడు వృత్తాలు మరియు రెండు సరళరేఖలు ఖండించు కొను గరిష్ఠ బిందువుల సంఖ్య

(1) 18
(2) 21
(3) 19
(4) 20

54. $\sqrt[3]{4}$ మరియు $\sqrt[4]{8}$ ల లబ్ధం

(1) $\sqrt[7]{32}$

(2) $\sqrt[12]{32}$

(3) $2 \cdot \sqrt[12]{32}$

(4) $2\sqrt[7]{12}$

55. ఒక సమాంతర చతుర్భుజం $ABCD$ లో ఆసన్న భుజాలు $\overline{AB}$, $\overline{BC}$ ల మధ్యబిందువులు వరుసగా $P$, $Q$ అయితే, సమాంతర చతుర్భుజం $ABCD$ వైశాల్యం. $\Delta DPQ$ వైశాల్యం =

(1) 8 : 3
(2) 3 : 8
(3) 5 : 7
(4) 7 : 5

56. $x + \frac{3}{x} = 5$ అయితే

$\frac{x^2(5-x)}{x^2+x+3} + \frac{x^2+x+3}{x^2(5-x)}$ యొక్క విలువ=?

(1) 2

(2) 6

(3) $\frac{5}{2}$

(4) $\frac{9}{2}$

**57.** ఒక తరగతిలోని విద్యార్థులందరి సగటు వయస్సు 15.8 సంవత్సరాలు. ఆ తరగతిలోని బాలుర సరాసరి వయస్సు 16.4 సంవత్సరాలు మరియు బాలికల సరాసరి వయస్సు 15.4 సంవత్సరాలు అయితే ఆ తరగతిలోని బాలుర, బాలికల సంఖ్యకు గల నిష్పత్తి

(1) 1 : 2 (2) 2 : 3

(3) 3 : 4 (4) 3 : 5

**58.** $\frac{x}{2x+y+z}=\frac{y}{x+2y+z}=\frac{z}{x+y+2z}=a$ అయితే $'a'$ ను కనుగొనుము.

($x+y+z\neq 0$ అని ఇవ్వబడినది.)

(1) $\frac{1}{3}$ (2) $\frac{1}{4}$

(3) $\frac{1}{8}$ (4) $\frac{1}{2}$

**59.** ప్రకటన (A) : $A(8,1)$, $B(k,-4)$ మరియు $C(2,-5)$ బిందువులు సరేఖీయాలు అయితే $k=4$.

కారణము (R) : $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ మరియు $C(x_3, y_3)$ బిందువులు సరేఖీయాలు అయినపుడు మాత్రమే $AB+BC=AC$ లేదా $AC+CB=AB$ లేదా $BA+CA=BC$ అవుతుంది.

(1) 'A' సత్యము మరియు 'R' అసత్యము

(2) 'A' అసత్యము మరియు 'R' సత్యము

(3) 'A' మరియు 'R' రెండూ సత్యములే కానీ 'R', 'A' కు సరియైన వివరణ కాదు.

(4) 'A' మరియు 'R' రెండూ సత్యములే మరియు 'R', 'A' కు సరియైన వివరణ.

**60.** "13, 14, 15, .........., 60 అను సంఖ్యలు కలిగిన కార్డులు ఒక పెట్టెలో వేసి బాగా కలుపబడెను. వీటి నుండి ఒక కార్డును యాదృచ్ఛికంగా తీయబడెను." ఈ సమాచారమును బాగా చదివి క్రింది జతపరుచుట చేయుము.

| | |
|---|---|
| i. తీయబడిన కార్డు మీదనున్న సంఖ్య 5 చే భాగించబడుటకు గల సంభావ్యత | p. $\frac{1}{4}$ |
| ii. తీయబడిన కార్డు మీదనున్న సంఖ్య ప్రధాన సంఖ్య అగుటకు గల సంభావ్యత | q. $\frac{36}{48}$ |
| iii. తీయబడిన కార్డు మీదనున్న సంఖ్య 19 యొక్క గుణిజం అగుటకు గల సంభావ్యత | r. $\frac{5}{24}$ |
| iv. తీయబడిన కార్డు మీదనున్న సంఖ్య ఒక సంయుక్త సంఖ్య అగుటకు గల సంభావ్యత | s. $\frac{1}{16}$ |

(1) p → iv, q → iii, r → ii, s → i

(2) p → iii, q → ii, r → iv, s → i

(3) p → i, q → ii, r → iii, s → iv

(4) p → ii, q → iv, r → i, s → iii

## HISTORY

61. క్రింది వానిలో తప్పుగా జతపరచబడిన జతను గుర్తించండి.

(1) మైఖెలాంజిలో – డేవిడ్ శిల్పము

(2) లియొనార్డో డా విన్సీ – మోనాలిసా

(3) ఫిలిప్పో బ్రూనెల్లెస్చి – 'ది లాస్ట్ సప్పర్'

(4) ఆల్బ్రెక్ట్ డ్యూరర్ – ప్రార్థించే చేతులు

62. జాబితా I లోని అంశాలను జాబితా II లోని అంశాలతో జతపరిచి క్రింది కోడ్ ఆధారంగా సరియైన జవాబును గుర్తించండి.

| జాబితా I (రచయిత) | జాబితా II (గ్రంథము) |
|---|---|
| A. మాకియవెల్లి | i. ప్రెయిజ్ ఆఫ్ ఫాలీ |
| B. మాంటెస్క్యూ | ii. ఉటోపియా |
| C. థామస్ మోర్ | iii. దిస్పిరిట్ ఆఫ్ లాస్ |
| D. ఎరాస్మస్ | iv. దిప్రిన్స్ |

(1) A – i, B – ii, C – iv, D – iii

(2) A – i, B – ii, C – iii, D – iv

(3) A – iv, B – iii, C – ii, D – i

(4) A – iv, B – ii, C – i, D – iii

63. క్రింది వాక్యాలను పరిగణించండి.

(i) ఇంగ్లండ్‌లో 1660 నుండి 1680 వరకు కొనసాగిన పార్లమెంటును 'సుదీర్ఘ పార్లమెంటు' (Long Parliament) అంటారు.

(ii) ''ప్రాతినిధ్యం లేనిదే పన్నులేదు'' అనేది 'మహోన్నత విప్లవం' (Glorious Revolution) యొక్క నినాదము.

పై వాక్యాలలో సరియైనవి ఏవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

64. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు మధ్య 'సామాజిక ఒప్పందం' పై ఆధారపడిన ప్రభుత్వాన్ని ప్రతిపాదించినవారు :

(1) రూసో

(2) జాన్ లాక్

(3) థామస్ జెఫర్సన్

(4) మాంటెస్క్యూ

65. ఫ్రాన్సులో బాస్టిల్ జైలు బద్దలయిన తేదీ :

(1) 1778 జూన్ 20

(2) 1786 మే 5

(3) 1789 జూలై 14

(4) 1798 జూలై 4

66. క్రింది వాక్యాలను పరిగణించండి.

(i) మెక్ ఆడమ్ (Mc Adam) 'పక్కా' రోడ్ల నిర్మాణాన్ని కనుగొన్నాడు.

(ii) స్టీఫెన్సన్ తయారు చేసిన ఆవిరి ఇంజనుకు 'రాకెట్' అనే పేరు పెట్టబడింది.

పై వాక్యాలలో సరియైనవి ఏవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

67. క్రింది వాక్యాలను పరిగణించండి.

(i) అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ నానాజాతి సమితి ఏర్పాటులో చురుకైన పాత్ర పోషించాడు.

(ii) నానాజాతి సమితి ఏర్పడిన తరువాత అమెరికా అందులో ఒక ముఖ్యమైన సభ్యదేశమయింది.

పై వానిలో సరియైన వాక్యము లేవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

68. సన్–యెట్–సేన్ కార్యక్రమానికి సంబంధించి జాబితా I లోని అంశాలను జాబితా II లోని అంశాలతో జతపరచండి. క్రింది కోడ్ ఆధారంగా జవాబును గుర్తించండి.

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A) సన్ | i) మంచూ వంశాన్ని పారదోలడం |
| B) మిన్ | ii) భూసంస్కరణలు, పరిశ్రమల నియంత్రణ |
| C) చుయి | iii) ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పరచడం |

(1) A)–i, B)–iii, C)–ii

(2) A)–i, B)–ii, C)–iii

(3) A)–ii, B)–iii, C)–i

(4) A)–ii, B)–i, C)–iii

69. బ్రిటన్‌వంటి పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు మొదట్లో హిట్లర్‌ను, నాజీలను ప్రోత్సహించాయి. ఇందుకు కారణం

(1) హిట్లర్ విధానాలు ప్రజాస్వామికమైనవని భావించడం.

(2) హిట్లర్ మొత్తం ఐరోపాను శక్తివంతం చేస్తాడని భావించడం

(3) హిట్లర్ సోవియట్ సోషలిజానికి వ్యతిరేకంగా నిలుస్తాడని

(4) హిట్లర్ తమను ఆర్థిక మంద్యం నుండి రక్షిస్తాడని

70. క్రింది వాక్యాలను పరిగణించండి.

(i) హిట్లర్ సామ్యవాదాన్ని యూదులకుట్రగా పేర్కొంటూ దానిపై దాడి చేశాడు.

(ii) హిట్లర్ పెట్టుబడిదారీ విధానాన్ని యూదుల కుట్రగా పేర్కొంటూ దానిపై దాడి చేశాడు.

పై వాక్యాలలో సరియైనవి ఏవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

71. ఈ జాతీయ నాయకుడు మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు నిరాహార దీక్షలోగడిపాడు. “ఒక పిచ్చివాడి చేతిలో నేను మరణించవలసివస్తే నేనాపని చిరునవ్వుతో చేయాలి.” అని పేర్కొన్నాడు ఆజాతీయనాయకుడెవరు?

(1) జవహర్‌లాల్ నెహ్రూ

(2) గాంధీజీ

(3) సుభాష్‌చంద్ర బోస్

(4) సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్

72. క్రింది వాక్యాలను పరిగణించండి. దిగువ ఇవ్వబడిన కోడ్ ఆధారంగా సరియైన జవాబును గుర్తించండి.

(A) మొదటగా ముద్రణా యంత్రాన్ని తయారు చేసినది జోహాన్స్ గుటెన్‌బర్గ్.

(B) మొదటగా కాగితాన్ని కనుగొన్న, అచ్చులతో ముద్రణ చేసిన వారు చైనీయులు.

(C) ముద్రణాయంత్రంపై మొదటగా ముద్రించబడిన గ్రంథం బైబిలు.

(1) (A), (B), (C) లు సరియైనవి.

(2) (A), (B) మాత్రమే సరియైనవి.

(3) (B), (C) మాత్రమే సరియైనవి.

(4) (A), (C) మాత్రమే సరియైనవి.

## GEOGRAPHY

73. ప్రపంచ వర్ష పాతమునకు సంబంధించి ఈ క్రింది వాక్యాలలో సరియైనది గుర్తించండి.

(1) $10^0$–$30^0$ ఉత్తర అక్షాంశాల మధ్య, $10^0$–$30^0$ దక్షిణ అక్షాంశాల మధ్య పశ్చిమ తీరంలో వర్షపాతం అధికము.

(2) $40^0$–$60^0$ ఉత్తర అక్షాంశాలమధ్య, $40^0$–$60^0$ దక్షిణ అక్షాంశాల మధ్య తూర్పు తీరంలో వర్షాలు అధికము.

(3) అల్పపీడన ప్రాంతాలలో వర్షపాతం స్వల్పము.

(4) ఖండాలమీద కంటే సముద్రాల మీద వర్షపాతం అధికము.

74. పరిమాణమును బట్టి మహాసముద్రాల అవరోహణ క్రమము (Descending order).

(1) పసిఫిక్, అట్లాంటిక్, హిందూ, అంటార్కిటిక్, ఆర్కిటిక్

(2) పసిఫిక్, అట్లాంటిక్, హిందూ, ఆర్కిటిక్, అంటార్కిటిక్

(3) పసిఫిక్, హిందూ, అట్లాంటిక్, ఆర్కిటిక్, అంటార్కిటిక్

(4) పసిఫిక్, ఆర్కిటిక్, అట్లాంటిక్, హిందూ, అంటార్కిటిక్

75. చెట్లకు మందమైన బెరడు, మైనం పూత ఆకులు ఇక్కడ ఉంటాయి :

(1) ఉష్ణమండల సతతహరిత అడవులు

(2) సమశీతోష్ణ సతతహరిత అడవులు

(3) సమశీతోష్ణ ఆకురాల్చు అడవులు

(4) మధ్యధరా వృక్షజాలము

76. క్రింది వాక్యాలను పరిగణించి దిగువ కోడ్ ఆధారంగా సరియైన జవాబును గుర్తించండి.

(i) ప్రపంచంలో చైనా తర్వాత వరిని అత్యధికంగా ఉత్పత్తి చేసేది భారతదేశము.

(ii) ప్రపంచంలో పప్పుధాన్యాల ఉత్పత్తిలోను, వినియోగం లోను భారతదేశం ప్రథమ స్థానంలో ఉంది.

(iii) ప్రపంచంలో చెరుకును అత్యధికంగా పండిస్తున్నది భారతదేశమే.

కోడ్ :

(1) (i), (ii), (iii) లు సరియైనవి

(2) (i), (ii) లు మాత్రమే సరియైనవి

(3) (ii), (iii) లు మాత్రమే సరియైనవి

(4) (i), (iii) లు మాత్రమే సరియైనవి

77. బాల్టిక్ సముద్రం చాలా తక్కువ లవణీయతను కలిగి ఉంటుంది. దీనికి ప్రధానమైన కారణం ఈ క్రింది వానిలో ఏది?

(1) బాష్పీభవనము

(2) అవపాతము

(3) సముద్రప్రవాహాలు

(4) నదుల నుంచి ప్రవహించివచ్చే మంచినీరు

78. క్రింది వాక్యాలను పరిగణించి వానిలో సరియైన వాటిని గుర్తించండి.

(i) సేంద్రియ ఎరువులలోని ఖనిజాలు మొక్కలకు మెల్లగా అందుబాటులోకి వస్తాయి.

(ii) దీర్ఘకాలంలో రసాయన ఎరువులు నేలసారాన్ని తగ్గిస్తాయి.

(1) (i) మాత్రమే సరియైనది

(2) (ii) మాత్రమే సరియైనది

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

79. గ్రీన్‌విచ్ ($0^0$) వద్ద సమయం మధ్యాహ్నం 12 గంటలు అయినప్పుడు చికాగో ($87^0 30'W$) మరియు చీరాల ($81^0E$) లలో స్థానిక సమయం వరుసగా.

(1) 5.46 am మరియు 5.32 pm

(2) 5.40 am మరియు 4.50 pm

(3) 6.10 am మరియు 5.24 pm

(4) 5.30 am మరియు 5.30 pm

80. జాబితా I లోని అంశాలను జాబితా II లోని వాటితో జతపరిచి దిగువ కోడ్ ఆధారంగా సరియైన జవాబును గుర్తించండి.

| జాబితా I (తీరము) | జాబితా II (రాష్ట్రము) |
|---|---|
| A. కోరమాండల్ | i. కర్ణాటక |
| B. సర్కార్ | ii. కేరళ |
| C. మలబార్ | iii. ఆంధ్ర ప్రదేశ |
| D. కెనరా | iv. తమిళనాడు |

కోడ్ :

(1) A – i, B – ii, C – iv, D – iii

(2) A – i, B – ii, C – iii, D – iv

(3) A – iv, B – iii, C – ii, D – i

(4) A – iv, B – ii, C – i, D – iii

81. నిమ్న హిమాలయాలను గురించి కింది వాక్యాలను పరిగణించండి.

(i) ఈ శ్రేణిలో పిర్‌పంజాల్ మహాభారత పర్వతశ్రేణులు ముఖ్యమైనవి.

(ii) ఈ శ్రేణిలో సతత హరితారణ్యాలు ఉన్నాయి.

పై వాక్యాలలో ఏవిసరియైనవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

82. క్రింది ద్వీపకల్పనదుల లక్షణాలను పరిగణించండి.

(i) స్థిరమైన ప్రవాహ మార్గము

(ii) వక్రతలు (meanders) ఉండడం

(iii) సాధారణంగా జీవనదులు కాకపోవడం

పై లక్షణాలలో ఏది/ఏవి సరియైనవి?

(1) (i), (ii), (iii)

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) మాత్రమే

(4) (i) మరియు (iii) మాత్రమే

83. క్రిందివానిలో దక్షిణానికి ప్రవహించే గంగానది ఉపనదులను గుర్తించండి.

(1) యమున, బెత్వా

(2) గోమతి, గండక్

(3) కోసి, థమ్సా

(4) చంబల్, గాగ్రా

84. భావన (A) : నైరుతి ఋతుపవన కాలంలో కోరమాండల్ తీరంలో అంతగా వర్షం కురవదు.

కారణం (R) : అది అరేబియా సముద్రశాఖకి వర్షచ్ఛాయా ప్రాంతంలోను, బంగాళాఖాతం శాఖకి సమాంతరంగాను ఉన్నది.

(1) 'A', 'R' లు సరియైనవి మరియు 'A' కు 'R' సరైన వివరణ.

(2) 'A', 'R' లు సరియైనవి కానీ 'A' కు 'R' సరైన వివరణ కాదు.

(3) 'A' సత్యము, 'R' అసత్యము.

(4) 'A' అసత్యము, 'R' సత్యము.

## POLITICAL SCIENCE

85. జాతీయ పతాకాన్ని, జాతీయగీతాన్ని గౌరవించడం :

(1) ప్రతి పౌరుడికీ గల ప్రాథమిక హక్కు

(2) ప్రతి పౌరుడి యొక్క ప్రాథమిక విధి

(3) రాష్ట్ర విధానపు ఆదేశ సూత్రము

(4) ప్రతి పౌరుడి యొక్క సాధారణ విధి

86. క్రింది వానిలో 42 వ రాజ్యాంగ సవరణ ఉద్దేశ్యము కానిది :

(1) ఎన్నికల వివాదాలలో న్యాయస్థానాలకు చోటులేకుండా చేయడం

(2) కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచడం

(3) వెట్టిచాకిరీ నిర్మూలన

(4) న్యాయవ్యవస్థ పార్లమెంటుకు లోబడి ఉండేలా చేయడం

87. పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో మంత్రులు :

(1) రాష్ట్రపతి చేత అతని విచక్షణ మేరకు నియమించబడతారు.

(2) ప్రధానమంత్రి చేత అతని విచక్షణ మేరకు నియమించబడతారు.

(3) రాష్ట్రపతి చేత ప్రధానమంత్రి సలహా మేరకు నియమించబడతారు.

(4) ప్రధానమంత్రి చేత రాష్ట్రపతి సలహా మేరకు నియమించబడతారు.

88. భారత ప్రధాన ఎన్నికల అధికారి యొక్క పదవీ కాలము :

(1) 6 సంవత్సరములు

(2) 5 సంవత్సరములు

(3) 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాల వయసు పూర్తి అయ్యేవరకు – ఏదిముందైతే అది

(4) 5 సంవత్సరాలు లేదా 60 సంవత్సరాల వయసు పూర్తి అయ్యేవరకు ఏది ముందైతే అది

89. పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయడానికి అభ్యర్థికి ఉండవలసిన కనీస విద్యార్హత :

(1) పదోతరగతి లేదా తత్సమానము

(2) ఇంటర్మీడియట్ లేదా తత్సమానము

(3) ఏదైనా డిగ్రీ

(4) ఎటువంటి విద్యార్హత ఉండనవసరం లేదు

90. 'కేశవానంద భారతి కేసు' గా ప్రాచుర్యం పొందిన సుప్రీం కోర్టు తీర్పు ఏమని చెబుతుంది?

(1) రాజ్యాంగంలోని కొన్ని మౌలిక అంశాలను ఎట్టి పరిస్థితులలోనూ సవరించడానికి లేదని

(2) రాజ్యాంగ ప్రవేశికలో 'లౌకిక' అనే పదాన్ని చేర్చాలని

(3) ప్రాథమిక హక్కుల నుండి 'ఆస్తిహక్కు'ను తొలగించాలని

(4) చట్టాలను సవరించడానికి లేదని.

91. భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ తేదీన జరుపుకుంటారు? ఎందుకు?

(1) నవంబరు 26 – ఆ రోజున రాజ్యాంగసభ మొదటి సమావేశం జరిగింది.

(2) జనవరి 26 – ఆ రోజున రాజ్యాంగం అమలులోనికి వచ్చింది.

(3) నవంబరు 26 – ఆ రోజున రాజ్యాంగం ఆమోదించబడింది

(4) జనవరి 26 – ఆరోజున రాజ్యాంగం మొదటి సారిగా ఆమోదించబడింది.

92. రాజ్యాంగ ప్రవేశిక లోని పదముల వరుసక్రమము :

(1) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర

(2) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య

(3) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర

(4) సర్వసత్తాక, సామ్యవాద, గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య

## ECONOMICS

93. క్రింది పన్నులను పరిగణించండి.

A) కార్పోరేటు పన్ను B) ఆస్తి పన్ను

C) ఆదాయ పన్ను D) సేవా పన్ను

పై వానిలో ప్రత్యక్షపన్నులలో చేరని పన్ను ఏది?

(1) A) మాత్రమే

(2) C) మాత్రమే

(3) A), B), C) లు మాత్రమే

(4) D) మాత్రమే

94. బహుళజాతి కంపెనీలు తమ పని ప్రదేశాన్ని ఎంచుకోవడంలో సాధారణంగా ఈ క్రింది అంశాన్ని ఒక అర్హతగా తీసుకోరు :

(1) మార్కెట్లకు దగ్గరగా ఉండడం

(2) తక్కువ ఖర్చుతో శ్రామికుల అందుబాటు

(3) బలమైన, మంచి కార్మిక సంఘాలు

(4) అనుకుల ప్రభుత్వ విధానాలు

95. క్రింది వానిలో భారత ఆర్థిక వ్యవస్థ కు సంబంధించిన తృతీయ రంగపు అంశము లేవి? దిగువ కోడ్ ఆధారంగా జవాబును గుర్తించండి.

A) వాణిజ్యము, రవాణా

B) ప్రభుత్వ పరిపాలన

C) గనుల తవ్వకం

D) సమాచార సాంకేతికత

కోడ్ :

(1) A, B, C లు మాత్రమే

(2) A, B, D లు మాత్రమే

(3) A, D లు మాత్రమే

(4) A, B, C మరియు D

96. పెట్టుబడి స్వభావాన్ని అనుసరించి క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.

(1) పనిముట్లు (2) ముడిసరుకు

(3) యంత్రాలు (4) భవనాలు

97. క్రింది వాక్యాలను పరిగణించండి.

(i) జనపనార, జనపనార వస్తువుల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత దేశానిది మొదటిస్థానం

(ii) భారతదేశంలో మొదటి సిమెంటు కర్మాగారము 1904 లో జంషెడ్‌పూర్ లో స్థాపించబడింది.

పై వాక్యాలలో ఏవి సరియైనవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

98. క్రింది వాక్యాలను పరిగణించండి :

(i) సజీవంగా పుట్టిన ప్రతి 100 మంది పిల్లలలో సంవత్సరం పూర్తి అయ్యే సరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియ జేసే సంఖ్యను 'శిశు మరణాల రేటు' (Infant mortality rate) అంటారు.

(ii) ఆరుసంవత్సరాలు, అంతకుమించిన వయసు వాళ్ళలో అక్షరాస్యతను తెలియజేసేది 'అక్షరాస్యతశాతం'.

పై వాక్యాలలో ఏవి సరైనవి?

(1) (i) మాత్రమే

(2) (ii) మాత్రమే

(3) (i) మరియు (ii) రెండూ సరియైనవే

(4) (i) మరియు (ii) రెంటిలో ఏదీ సరియైనదికాదు

99. వ్యవసాయమునకు సంబంధించి క్రింది వాక్యములలో సరికానిది :

(1) ప్రచ్ఛన్న నిరుద్యోగం ప్రముఖంగా కనిపిస్తుంది

(2) నేటికీ ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న రంగము

(3) నేరుగా వస్తూత్పత్తి ఉండదు

(4) ఉత్పత్తిలో ప్రకృతి ప్రధానపాత్ర పోషిస్తుంది

100. మనదేశంలో భారత జాతీయ సహకార యూనియన్ వారి మార్గదర్శకాల మేరకు సహకార వారోత్సవాలను:

(1) నవంబరు 14 నుండి 20 వరకు జరుపుతారు

(2) జనవరి 10 నుండి 16 వరకు జరుపుతారు

(3) ఏప్రిల్ 10 నుండి 16 వరకు జరుపుతారు

(4) జులై 1 నుండి 7 వరకు జరుపుతారు

**Space for Rough Work**